# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

పత్రికా ప్రకటన. తేదీ.01.01.2025.

**<u>నూతన సంవత్సరం-2025కి స్వాగతం పలుకుతూ వినూత్న కార్యక్రమం చేపట్టిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఐ.పి.ఎస్. గారు</u>**

నగరంలో న్యూ ఇయర్ బందోబస్త్ విధులు నిర్వహిస్తూ ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియం ఎదురుగా వున్న వ్యాస్ కాంప్లెక్స్ వద్ద సిబ్బంది తో కలిసి నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఐ.పి.ఎస్. గారు. "నూతన సంవత్సరం - 2025 స్వాగతం పలుకుతూ హెల్మెట్, సీట్ బెల్ట్ వాడకం పై అవగాహన కల్పిస్తూ, హెల్మెట్ లేకుండా వాహనం నడుపుతున్న వాహన దారులకు హెల్మెట్ లను అందిస్తూ **సేఫ్టీ ఫస్ట్ - హెల్మెట్ మస్ట్** అనే నినాదంతో హెల్మెట్ యొక్క ఆవశ్యకతను తెలిపే విధంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఎన్.టి.ఆర్.జిల్లా ప్రజలకు మరియు పోలీస్ సిబ్బంది అందరికి అందరికీ శాంతి, శ్రేయస్సు, ఉల్లాసం, సంతోషాలను అందించాలని కోరుకుంటూ హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భగంగా పోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతూ.......కొత్త యేడాదిలో అందరూ ట్రాఫిక్ నిబందనల పై అవగాహన కలిగి ఉండాలని, సీటు బెల్ట్, హెల్మెట్ లేకపోవడంతో చాలా మంది ప్రాణాలు కోల్పోయారు, వారి కుటుంబాలు చిన్నా భిన్నం అయ్యాయి, పోలీసు శాఖ తరపున ఇక నుంచి అందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి, నిర్లక్ష్యం కారణంగా ప్రాణాలు కోల్పోకండి కొత్త యేడాదిలో కొత్త నిర్ణయంతో అందరూ మంచిగా ఉండాలి

ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఐ.పి.ఎస్.,గారు, డి.సి.పి.లు శ్రీ గౌతమీ షాలి ఐ.పి.ఎస్ గారు, శ్రీ తిరుమలేశ్వర రెడ్డి ఐ.పి.ఎస్.గారు, కృష్ణమూర్తి నాయుడు గారు, ఏ డి సి పి లు, ఎ. సి. పి. ఇన్స్పెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

* * *